## వైసీపీ జిల్లా పంచాయతీ రాజ్ ఉపాధ్యక్షులుగా కలటూరు సర్పంచ్ సురేష్



**ఆగిరిపల్లి మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా పంచాయతీ రాజ్ విభాగానికి ఉపాధ్యక్షులుగా ఆగిరిపల్లి మండల పరిధి కలటూరు గ్రామ సర్పంచ్ రాఘవరపు సురేష్ నియమించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించి నందుకు వైసీపీ పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు శ్రీ ఆళ్ల కాళీ శ్రీనివాస్ (నాని)కి, నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావుకి, యువ నాయకులు మేకా వేణుగోపాల అప్పారావు (చంటి నాయన)కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. జిల్లాస్థాయిలో ఈ పదవికి న్యాయం చేసే విధంగా, గ్రామస్థాయిలో పంచాయితీ రాజ్ వ్యవస్థ మరింత ప్రతిష్ట పరిచే విధంగా, స్థానిక సర్పంచుల యొక్క సమస్యలు, గ్రామ పంచాయతీ సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారం కోసంకృషి చేస్తూ,స్థానిక శాసనసభ్యులు నామీద ఉంచినటువంటి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి,ఈ పదవికి న్యాయం చేస్తానని తెలియజేస్తూ,ఈ పదవికి సహకరించిన అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని సురేష్ తెలిపారు.

## శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి హుడీ లెక్కింపు



**పాలకొల్లు, మేజర్న్యూస్:** పట్టణంలో వేంచేసియున్న శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము లో ఉన్న హుండీలను బుధవారం వర్దినీడి వెంకటేశ్వరరావు, తనిఖీదారు భీమవరం వారి పర్యవేక్షణలో తెరిచి లెక్కించగా 83 రోజులకు రూ. 22,63,834/- లు అన్నదాన హుండీ రూ.21,099/-లు మొత్తం రూ.22,84,933/-లు వచ్చినది సదరు కార్యక్రమంలో ధరకర్తల మండలి ఛైర్మన్ కోరాడ శ్రీనివాసరావు ధర్మకర్తలు బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థల వారు పోలీసు,రెవిన్యూ,వారు పాల్గొన్నారు, యాళ్ల సూర్యనారాయణకార్యనిర్వాహణ అధికారి తెలిపారు.

# మట్టి ట్రాక్టర్ల నుండి రక్షణ కల్పించండి బాబోయ్

**మట్టి ట్రాక్టర్లు వేగానికి భయాందోళనలో ప్రజలు..**
**మట్టి ట్రాక్టర్ల వేగాన్ని నియంత్రించే నాధుడే కరువు..**







**జీలుగుమిల్లి,మేజర్న్యూస్:**మట్టిని తరలిస్తూ గ్రామాల్లోని రహదారులపై అతివేగంతో ట్రాక్టర్లు తిరగడంతో ఎక్కడ ఎప్పుడు ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. మట్టి ట్రాక్టర్లు వెళ్లే వేగానికి రోడ్డుపైనే ఇంజన్ నుండి ట్రక్కులు వీడిపోయి తిరగబడుతున్నాయని వేగాన్ని నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. జీలుగుమిల్లిమండలకేంద్రంలో మంగళవారం తెల్లవారుజాము నుంచి రాత్రి 7 గంటల వరకు గ్రామంలోని పలు బేస్మెంట్లలోకి, ఇంటి పరిసరాలలోకి జెసిబి, ట్రాక్టర్ల సహాయంతో ఊరు బయట మట్టిని తరలించి ఒక వ్యక్తి అమ్ముకున్నారు. మట్టిని తరలించేందుకు సుమారు 15 ట్రాక్టర్లును ఏర్పాటు చేసుకున్నారు. ఒక్కొక్క ట్రక్కు సుమారు 800 నుంచి రూ.1000 వరకు అమ్ముతూ ఒక రోజులోనే సుమారు 300 ట్రక్కులను మట్టిని ఊరు బయట నుంచి మండల కేంద్రం జీలుగుమిల్లిలోకి తరలించారు. అయితే మట్టిని తరలించే క్రమంలో ఎంత వేగంగా వెళితే అన్ని ఎక్కువ ట్రక్కులు మట్టిని గ్రామంలోకి తరలించుకుని సొమ్ము చేసుకోవాలని మట్టి మాఫియా దారులు ట్రాక్టర్లను అతివేగంగా పరుగులు పెట్టిస్తున్నారు. ఒక ట్రాక్టర్ కు రోజు మొత్తంలో ఎన్ని ట్రక్కులు అమ్ముకోగలిగితే అంత ఎక్కువ డబ్బు చేతికి అందుతుందని అత్యాశతో అతి వేగంగా మట్టి తరలింపు చేపడుతున్నారని పలువురు పేర్కొంటున్నారు. ట్రాక్టర్లు తిరిగే వేగానికి ఎటువైపు నుంచి ప్రమాదం ముంచుకొస్తుందో అని బిచ్చుబిక్కుమంటూ గడుపుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఎక్కువ ట్రక్కులు తరలించే ఉద్దేశంతో ఎదుట వచ్చే వాహనాలను అతివేగం లో తప్పించే ప్రయత్నంలో ఒక ట్రాక్టర్ ఇంజన్ నుండి ట్రక్కు విడిపోయి రోడ్డుపై పడింది. అటుగా వెళుతున్న వాహన సోధకులు స్థానికులు ఒక్కసారిగా కేకలు పెడుతూ పరుగులు తీశారు. అయినా మట్టి మాఫియా దారులకు మాత్రం అడ్డు అదుపు లేకుండా వేగాన్ని తగ్గించకుండా మట్టిని తవ్వుకుంటూ అమ్ముకుంటూనే ఉన్నారని స్థానికులు పేర్కొంటున్నారు. రోజులో వందల ట్రక్కుల్లో మట్టిని తరలిస్తూ లక్షల సొమ్ము చేసుకుంటున్న మాఫియా గ్రామంలో ఎవరిని లెక్కచేసే పరిస్థితి లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో నిత్యం అడ్డగోలుగా అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న పట్టించుకునే వారే లేరా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. జరగరాని ప్రమాదం ఏదైనా జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టిని తరలించే ట్రాక్టర్లు డ్రైవర్లకు లైసెన్సులు కూడా ఉండవని మైనర్ బాలురే ట్రాక్టర్ తోలకాలలో ఉంటారని పేర్కొంటున్నారు. అంతేకాకుండా లౌడ్ స్పీకర్లతో అధిక శబ్దాలతో పాటలు పెడుతూ అతివేగంతో గ్రామాల్లో వీధులలో విచ్చలవిడిగా ట్రాక్టర్లు తిరుగుతున్నాయని దీంతో రోడ్లన్నీ ధ్వంసం అవుతున్నాయని అంటున్నారు. మట్టితోలకం మొదలుపెట్టారు అంటే ఆ వీధుల్లో ప్రజల కంటికి కనబడరని పేర్కొంటున్నారు. మట్టి తరలించే సమయంలో వేగాన్ని తగ్గించి ప్రయాణం చేసేలా చర్యలు తీసుకొని ప్రమాదాలు జరగకుండా కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. ఈ సంఘటనపై తాసిల్దారు జి సుందర్ సింగ్ ను వివరణ కోరగా మట్టి తోలుకునేందుకు ఎటువంటి పరిమిషన్ ఇవ్వలేదని అయితే పనికిరాని మట్టి బ్యాస్మెంటులోకి తోలుతున్నారని మట్టి ట్రాక్టర్లు అతివేగంగా వెళుతున్నట్లు తన దృష్టికి రావడంతో వివరాలు సేకరించాలని వీఆర్వో ను ఆదేశించినట్లు తెలిపారు.

## జిల్లా స్థాయి పాటల పోటీ విజేతలు




**పెనుమంట్ర, మేజర్న్యూస్ :** పొలమూరు ఏపిఫానియా లూథరన్ చర్చిలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రైస్తవ పాటల పోటీలో విజేతలు పేర్లు నిర్వాహకులు స్థానిక పెరిష్ పాస్టర్ రెవరెండ్ ఆశిష్ విక్టర్ వెల్లడించారు. ప్రథమ స్థానం తనుకు కు చెందిన పాలకొండ వంశీ కృష్ణ, ద్వితీయ స్థానం కోయ్యేటిపాడు కు చెందిన తానేటీ నవ్య, తృతీయ స్థానం స్థానిక గాయని బుర్రా శిరీష లు విజేతలు గా నిలిచారు అని అన్నారు. చిలకపాటి దెబొర, అలుగు మేఘన, మల్లిపూడి ప్రిస్కిల్లా లు కన్సోలేసన్ బహుమతి కోసం ఎంపిక అయ్యారని, పోటీల న్యాయ నిర్ణేతలుగా ప్రముఖ సువార్త గాయకులు సోలమన్ రాజు, ఏసుపాధం, బాలాజీ వ్యవహరించి గాయకులకు సూచనలు సలహాలు అందించారని అన్నారు. కార్యక్రమాన్ని విద్యావేత్త మానుకొండ దావీదు నిర్వహించారు విజేతలను పేరిష్ డెలిగేట్ వడ్లమూడి ప్రదీప్ కుమార్, 6 వ వార్డ్ మెంబర్ తాడిపర్తి సుజాత, పాస్టర్ వి.నవీన్, సిఆర్ పత్తుల మోహన రావు తదతరులు అభినందించారు, విజేతలకు క్రిస్మస్ కార్యక్రమంలో బహుమతులు ప్రదానం జరుగుతుందని ఆశిష్ విక్టర్ వెల్లడించారు.

## వంట, వార్పు కార్యక్రమం నిర్వహించిన అంగన్వాడీలు



ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి సిబ్బంది చేపట్టిన నిరవధిక నిరసనలు దీక్షలు బుధవారం 9వ రోజుకి చేరుకున్నాయి. ఈ క్రమంలో ద్వారకాతిరుమల తాసిల్దార్ ఆఫీస్ వద్ద వంటావార్పు కార్యక్రమం నిర్వహించి తమ నిరసనలు తెలియజేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంకాబత్తుల పాపారావు, పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు దీక్షలో పాల్గొని మాట్లాడుతూ అంగనవాడి కార్యకర్తల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ తరపున అంగనవాడి వర్కర్లకు సంఘీభావం ప్రకటించారు. ఈ క్రమంలో మురళి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కరెంటు స్తంభాన్ని ఢీకొన్న స్కూల్ వ్యాన్







**పాలకొల్లు, మేజర్న్యూస్:** స్థానిక రంగ మన్నార్ పేటకు చెందిన ఒక ప్రైవేటు స్కూలు వ్యాను కరెంట్ పోలును ఢీకొంది, వ్యాన్లో విద్యార్థులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది, పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ దిమ్మ నుండి క్రిందకి పడిపోయింది

## అత్యధికంగా ఓట్లు వేసిన దళితులపైనే కక్ష



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** వైసీపీ ప్రభుత్వానికి 2019 ఎన్నికల్లో అత్యధికంగా ఓట్లు వేసిన దళితులపైనే కక్ష అని రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పెచ్చెట్టి వెంకట నరసింహారావు(బాబు) పట్టణ టిడిపి అధ్యక్షులు వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త సిద్దిరెడ్డి అప్పారావు , 11 వ వార్డు ఎక్స్ కౌన్సిలర్ బత్తుల మేరీ రత్న కుమారి అన్నారు. పాలకొల్లు పట్టణ 11 వ వార్డులో టిడిపి,, జనసేన ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సోమవారం జగన్ ప్రభుత్వంలో దళితులకు రద్దు అయిన 27 సంక్షేమ పథకాలు, ఎస్సీ సబ్ ప్లాన్ నిర్వీర్యం వంటివి గడపగడపకు తీసుకువెళ్లే కార్యక్రమంలో పాల్గొన్నారు. టిడిపి జనసేన ఎస్సీ సెల్ నాయకులతో కలిసి ఆయనతోపాటు జనసేన నాయకులు శిద్ది రెడ్డి అప్పారావు, బోనం చినబాబులు తదితరులు ఇంటింటికి తిరిగారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ నాలుగున్నర సంవత్సరాలలో దళితులకు కొత్తగా సంక్షేమ పథకాలు అమలు చేయకపోగా గత ముప్పై నలభై సంవత్సరాలు నుండి పొందుతున్న 27 పథకాలు రద్దయ్యాయన్నారు. మరి ముఖ్యంగా దళిత ప్రాంతాల అభివృద్ధికి సంబంధించిన ఎస్సీ సబ్ ప్లాన్ ను నిర్వీర్యం చేసి ఒక్క రూపాయి కూడా వెచ్చించలేదన్నారు. దళితులను ప్రభుత్వం ఏవిధంగా మోసం దగా చేసిందో చెప్పేం దుకు దళిత పేటలు, వాడల్లోకి వెళుతుంటే దళిత బిడ్డలు ఎదురొచ్చి ఈ ప్రభుత్వంపై వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగజ్జీవన్ రావ్‌ల స్ఫూర్తితో రాబోయే టిడిపి జనసేన ప్రజా ప్రభుత్వం దళితుల సంక్షేమం అభివృద్ధికి కట్టుబడి ఉంటుందని రెండు పార్టీల నాయకులు హామీ ఇచ్చారు.

## తొమ్మిదో రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె




**భీమడోలు,మేజర్న్యూస్ :** భీమడోలు మండల పరిధిలో సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో 9వ రోజుకు చేరింది. శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.లింగరాజు సందర్శించారు. ప్రసంగించారు అనంతరం అంగన్వాడీల శిబిరం వద్దే. వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి అంగన్వాడీ యూనియన్ నాయకులు స్వర్ణ కుమారి చెల్లామణి నాయకత్వం వహించారు.

## భూహక్కుల యాజమాన్య చట్టం రద్దు




**భీమడోలు,మేజర్న్యూస్ :** ఎ.పి. భూ హక్కుల యాజమాన్య చట్టం రద్దు చేయాలని కోరుతూ భీమడోలు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు. బుధవారంతో రెండో రోజుకు చేరాయి. భీమడోలు జంక్షన్ లో ఏర్పాటు చేసిన శిబిరంలో కాలి గంగరాజు, ఓగిరాల ప్రసాద్. రిలే నిరాహార దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు కాలి నాగేశ్వరరావు, గంగరాజు తో పాటు రాజారావు ప్రసంగించారు.

## రెండో అంతర్జాతీయ తెలుగు మహాసభల సన్నాహక సమావేశం



**వీరవాసరం,మేజర్న్యూస్:** ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో రాజమహేంద్రవరంలో జరగబోయే రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభల సన్నాహక కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ఎం ఆర్ కె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వీరవాసరం కళాపరిషత్ వారి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జుత్తిగ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా వీరవాసరం కళాపరిషత్ అధ్యక్షులు గుండా రామకృష్ణ విచ్చేశారు. కార్యక్రమంలో చిలకమర్తి లక్ష్మీ నరసింహం వంశస్థులు తెలుగు పండితులు చిలకమర్తి సుబ్రహ్మణ్య శాస్త్రి ముఖ్య వక్తగా విచ్చేసి తెలుగు భాష విశిష్టతను, చిలకమర్తి వారి గొప్పతనాన్ని, ప్రాచీన కవులు తెలుగుభాష అభివృద్ధికి చేసిన కృషిని విద్యార్థులకు, సభికులకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు చిలకమర్తి వారు సాహిత్యరంగంలో చేసిన కృషిని, స్వాతంత్ర్యసాధనలో చూపిన చొరవను వివరించారు. ఈ సందర్భంగా చిలకమర్తి సుబ్రహ్మణ్యశాస్త్రిని ఎంఆర్ కె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు పంపన సాయిబాబు, ఆనందరావు, సంస్కృత ఉపాధ్యాయుడు డా.చిలుకూరి ఫణికుమార్, సుబ్రహ్మణ్యం, భానుకుమారి, అడ్డాల కృష్ణ, నరసింహారావు, లక్ష్మీ పార్వతి, శనివారపు ప్రసాద్, రవికుమార్, కమకలక్ష్మి, శివకుమార్, అప్పారావు తదితరులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతిభను వెలికి తీసేందుకు విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం



**భీమడోలు,మేజర్న్యూస్ :** విద్యార్థులలో నిబిడీకృతమై ఉన్న ప్రతిభను వైఖరివెలికి తీసేందుకు విద్యా,వైజ్ఞానికప్రదర్శనలు సహకరిస్తాయని భీమడోలు మండల విద్యాధికారి నెంబర్ 1 శ్రీనివాసరావు అన్నారు. భీమడోలు హై స్కూల్ వేదికగా మండల స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2023- 24 కార్యక్రమాల్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి సంధానకర్తగా ఉపాధ్యాయుల మండే సుధాకర్ వివరించారు. ప్రదర్శనలలో భీమడోలు మండల పరిధిలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు, రెండు ప్రాథమిక ఉన్నతపాఠశాలలు,బిఆర్అంబేద్కర్గురుకులం పొలసానిపల్లికి చెందిన విద్యార్థులుపాల్గొన్నారు.45అంశాలపైవిద్యార్థులు తయారుచేసిన పలు అంశాలనుప్రదర్శనకుఉంచారు.వీటిలోకొన్నింటిని ఉపాధ్యాయులు తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు.

న్యాయనిర్ణేతలుగామండల విద్యాధి కారితో పాటుభీమడోలు హైస్కూల్ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస రావు, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు చెందిన అధ్యాపకులు పవన్ కుమార్ పాల్గొన్నారు. ప్రదర్శనలు ఏడు సబ్జెక్టులకు చెందిన అంశాలను ప్రదర్శించారు. వీటినించే టీచర్ ఎగ్జిబిట్, విద్యార్థుల వ్యక్తిగత ఎగ్జిబిట్ ,విద్యార్థుల గ్రూప్ ఎగ్జిబిట్ అంశాల వారీగా మండల స్థాయి విజేతలను ఎం పిక చేశారు వీరు జిల్లాస్థాయి ప్రదర్శనలకు హాజరు కావలసి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమా నికి అధ్యక్షత వహించిన భీమడో లు హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు మాట్లాడు తూ ,విద్యా వైజ్ఞానిక ప్రదర్శన వల్ల విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి పెరుగుతుందని, పలు అంశాలను నేర్చుకోవాలన్న జిజ్ఞాస కలుగుతుందని వివరించారు.అనంతరం ప్రదర్శన విజేతలుగా నిలిచిన భీమడోలు హై స్కూల్ ఉపాధ్యాయురాలు ఎండి హసీనా బేగం తయారుచేసిన రొటేషనల్ సెమిస్ట్రీ గుండుగొలను హైస్కూల్ ఉపాధ్యాయురాలు ఎల్రమాదేవి తయారుచేసిన ఔషధ మొక్కలు ఉపయోగాలు అంశాలు ప్రథమ,ద్వితీయ స్థానాలను దక్కించుకున్నాయి. విద్యార్థుల వ్యక్తిగత ఎగ్జిబిట్ ప్రదర్శన ఆగడాలలంక హై స్కూల్కి చెందిన విద్యార్థి తయారు చేసావా బ్రౌత్ అనలైజర్ ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నది .విద్యార్థుల గ్రూప్ ఎగ్జిబిట్లో గుండుగొలను హైస్కూల్ విద్యార్థులు బి రాజేష్ జి హర్షిత తయారుచేసిన సేంద్రియ వ్యవసాయ విధానం ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నాయి. విజేతలకు భీమడోలు హైస్కూల్లో గురువారం నిర్వహించే కార్యక్రమానికి హాజరుకానున్న శాసనసభ్యులు వాసు బాబు చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతి చేస్తామని నిర్వాహకులు తెలిపారు.

# 26 నుంచి జరిగే ఆడుదాం..ఆంధ్రకు సన్నద్ధం

**సీఎం నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్**



**ఏలూరు,మేజర్న్యూస్:**జిల్లాలో ఈనెల 26 నుంచి నిర్వహించే ఆడుదాం..ఆంధ్రటోర్నమెంట్ నిర్వహణ కు పూర్తిస్థాయిలో సన్నద్ధమైనట్లు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు.తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం ఆడుదాం.. ఆంధ్ర కార్యక్రమంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్కు ఏలూరు కలెక్టరేట్ విసి హాలు నుంచి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, ఏలూరు ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, డిఎస్ డిఓ బి. శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ డా. శర్మిష్ట, డిఇఓ శ్యామ్ సుందర్, నగరపాలక సంస్థ కమీషనరు ఎస్. వెంకటకృష్ణ, జెడ్పి డిప్యూటీ సిఇఓ ఎస్. నిర్మలాజ్యోతి, తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఆడుదాం..ఆంధ్ర టోర్నమెంట్ కు సంబంధించి గ్రామ స్థాయినుంచి రాష్ట్రస్థాయి వరకు క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖో ఖో వంటి క్రీడాపోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు.యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు, ప్రోత్సహించడంతో పాటు ప్రతిఒక్కరి ఆరోగ్యంపట్ల అవగాహన కలిగించేందుకు ఈ టోర్నమెంట్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ పోటీల నిమిత్తం ఇంతవరకు 1,42,347 మంది తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు. వీరిలో 88 వేల 029 మంది పురుషులు,54వేల 318 మంది మహిళలు ఉన్నారన్నారు. ఈ క్రీడా పోటీల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 318 ఆట స్థలాలను గుర్తించగా వాటిలో 114క్రికెట్కోసం గుర్తించబడ్డాయన్నారు. మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో అంబాసిడర్ల ను కూడా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఆయా క్రీడా పోటీలకు సంబంధించిన కిట్లను కూడా ఇప్పటికే ఆయా కేంద్రాలకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. గ్రామస్థాయిలో పాల్గొని గెలుపొందిన వారు మండలస్థాయిలో ఆతర్వాత నియోజకవర్గం, జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో నగదు బహుమతులు కూడా అందించబడతాయన్నారు. జిల్లాలో ఈనెల 26 నుంచి నిర్వహించే ఆడుదా..ఆంధ్ర టోర్నమెంట్ ను ప్రణాళిక బద్ధంగా నిర్వహించి విజయవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేసిన ముదునూరి



**నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న అతిపెద్ద కార్యక్రమం ఆరోగ్య శ్రీ అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.మండలంలోని చిట్టవరం గ్రామసచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కొత్త పీచర్లతో స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంను రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని నియోజకవర్గంలోని చిట్టవరం గ్రామం నుండి బుధవారం పంపిణీ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు సర్పంచ్ తాడి లక్ష్మణరావు అధ్యక్షత వహించారు. ముదునూరి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో అతిపెద్ద మైలురాయి కుటుంబానికి రూ 5 లక్ష నుండి రూ25 లక్షల రూపాయల వరకు పెంచడం అని ఆయన అన్నారు. దివంగత నేత డా: వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్య శ్రీ పథకాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లి భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా 3,500 రకముల జబ్బులకు ఉచితముగా వైద్యమును అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ది అన్నారు. ఇప్పుడున్న కార్డుల స్థానంలో నియోజకవర్గంలోని అర్హులందరికీ కొత్త కార్డులు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు, చిట్టవరం గ్రామంలో రూ336 కోట్లు విలువగల 1,345 కార్డులను అందించమని అన్నారు. గ్రామంలో 160 మంది పేద ప్రజలకు కోటి రూపాయలు వైద్య పరంగా ఖర్చు చేసి నెల రోజులు పాటు రూ పోషణగా 6.77 లక్షల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆయన అన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో నూ10 వేలు సింగిల్ బెడ్ ఆసుపత్రులు నిర్మించి వైద్యాన్ని అందుబాటులోకి తేవడం జరిగిందని ఆయన అన్నారు.ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ద్వారా గ్రామాల్లోని ప్రజలందరికీ ఒకేరోజు వైద్య పరీక్షలు చేయించి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.రెండో విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమం జనవరి నెలలో ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న అతి పెద్ద కార్యక్రమం ఆరోగ్యశ్రీ అని ఈ అవకాశమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. ఈ సందర్భంగా అర్హులైన వారికి ఆరోగ్యశ్రీ కార్డులను ఆయన పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఛైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, ఎంపీటీసీ నక్క లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకిలేటి ఆనంద్,ఆత్మ ఛైర్మన్ కడలి రాంబాబు, ప్రజా ప్రతినిధులు మైల బత్తుల శ్రీను, వైసీపీ మండల యువజన విభాగమ అధ్యక్షుడు చినమిల్లి చంద్రశేఖర్,కొల్లా శ్రీనివాస్, జక్కంపూడి నాని ,చల్లా సత్యనారాయణ,, అంతర్వేది నాగేశ్వరరావు ,ఏలూరి చంద్రశేఖర్, యడవల్లి కొండ, ఇన్ఛార్జి ఎంపీడీవో వి కె. వీరభద్రరావు,డావి. స్వరూప్, వైద్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదో రోజు వంట వార్పు చేసి అంగన్వాడి కార్యకర్తల నిరసన



**పెనుమంట్ర, మేజర్న్యూస్ :** అంగన్వాడి కార్యకర్తల రిలే నిరాహారదీక్షలో భాగంలో బుధవారం తొమ్మిదో రోజు వంట వార్పు చేసి తమ నిరసనను తెలియజేశారు. తాసిల్దార్ కార్యాలయం సమీపంలో పెనుమంట్ర మండల అధ్యక్షులు కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసు) వాహనాన్ని అడ్డగించిన అంగన్వాడీలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తమకు తగు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం వినతి పత్రం అందుకున్న వాసు మాట్లాడుతూ ప్రభుత్వం కచ్చితంగా అంగన్వాడీలకు అండగా ఉంటుందని ఏమి ఆధార్య పడవలసిన అవసరం లేదని భరోసా ఇచ్చారు, ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ భవాని. సాయి మహాలక్ష్మి , మౌనిక, సరస్వతి తో పాటు పలువురు అంగన్వాడీ కార్యకర్తలకు సిఐటియు మండల కార్యదర్శి కోడే శ్రీనివాస ప్రసాద్ ఆధ్వర్యంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కూసంపూడి సుబ్బరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బళ్ళ చిన్నవీరభద్రరావు, ఆశా వర్కర్లు, సివిల్ సప్లై హమాలీలు, రైస్ మిల్లు వర్కర్లు ఐకెపి యానిమేటర్లు తదితరులు సంఘీభావం తెలిపారు.

## యువగళం సభకు తరలిన నాయకులు



**పెనుమంట్ర, మేజర్న్యూస్ :**మార్టేరు పంచగ్రామాల నుండి విశాఖపట్నం యువగలం మీటింగ్ కు తరలి వెళుతున్నామని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అన్నారు, యువగలం మీటింగ్ సక్సెస్ కావాలని అందరు తరలి రావాలని మండల నాయకులు కోరారు,జై తెలుగుదేశం జై జనసేన జై చంద్రబాబు జై పవన్ కళ్యాణ్ జై పితాని అని నినాదాలు చేస్తూ తరలివెళ్లారు.

# సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,21 డిశంబర్ 2023



## క్రీడలతో మానసిక ఉల్లాసం..

### ఎమ్మెల్యే తెల్లం బాలరాజు వెల్లడి..



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** క్రీడల వలన దేహదారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం పెంపొందించుకోవచ్చని పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు పేర్కొన్నారు.బుధవారం బర్రింకలపాడు గిరిజన గురుకుల పాఠశాలలో అండర్-17 జోనల్ స్థాయి క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ క్రీడలలో పలు రకాల క్రీడా పోటీలకు జోన్-2 పరిధిలోని 17 గిరిజన గురుకులాల నుంచి 450 మంది క్రీడాకారులు పాల్గొన్నారని ప్రిన్సిపల్ బి.పెద్దిరాజు తెలిపారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు తెల్లం బాలరాజు మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థి మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని అన్నారు. గిరిజన గురుకులాల్లో చదువుతో పాటు ఆటలకు మంచి ప్రాధాన్యత వుంటుందన్నారు. మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు క్రీడల అవసరాన్ని గుర్తించి ఆడుదాం ఆంధ్ర పేరుతో ఆటల పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఆటల్లో పాల్గొనడంతో మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుంది అన్నారు. అలాగే ఆటల పోటీల్లో పాల్గొనే విద్యార్థులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి స్నేహ భావంతో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కోర్స పోసమ్మ, జెడ్‌పిటిసి మల్లం వసంతరావు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సంద ప్రసాద్ కక్కిరాలచక్రి వైస్‌ఎంపిపి సోమ గాని.శ్రీనివాస్, ఎంపిటిసి సున్నం సురేష్, సొసైటీ అధ్యక్షులు బోధ శ్రీనివాస్, చిట్టి బొమ్మ శ్రీనివాస్ ఎంపీడీవో కృష్ణప్రసాద్, గురుకుల ప్రిన్సిపల్ బుడితి పెద్దిరాజు, వైస్ ప్రిన్సిపల్ రమేష్, పీడీలు నాయకులు కుంజ రాముడు, ఉప్పల రాంపండు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## జగనన్న విదేశీ విద్యాదీవెన కింద
## 11 మంది విద్యార్థులకు రూ. 84.93 లక్షలు


### జగనన్న సివిల్ సర్వీసెస్ కింద ఇద్దరికి రూ.2 లక్షలు
### జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :**జిల్లాలో జగనన్న విదేశీ విద్యాదీవెన, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద 13మందివిద్యార్థులకు రూ.86.93 లక్షలు ఆర్థిక ప్రయోజనం చేకూరిందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు.తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న విదేశీ విద్యాదీవెన పథకం, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జమచేశారు.ఏలూరు కలెక్టరేట్ విసి హాలు నుంచి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి, సాంఘీక సంక్షేమ శాఖ జెడిజయప్రకాష్,ఏలూరుఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి,నగరపాలకసంస్థ కమీషనర్ ఎస్. వెంకటకృష్ణ,డిఎంహెచ్ఓ డా.శర్మిష్ట, జెడ్పి డిప్యూటీసిఇఓ ఎస్.నిర్మలాజ్యోతి,పలువురు లబ్దిదారులు పాల్గొన్నారు.ఈసందర్భంగా జగనన్న విదేశీ విద్యాదీవెన,జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకం కింద 13 మంది విద్యార్థులకు రూ.86.93 లక్షల మెగా చెక్కును లబ్ధిదారులకుకలెక్టర్ ప్రసన్నవెంకటేష్ అంద జేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న విదేశీ విద్యాదీవెన కింద 11 మంది విద్యార్థులకు రూ. 84,93,077 ఆర్థిక సహాయాన్ని అందించగా జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహం కింద రూ. 2 లక్షల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. ఎస్సీ కేటగిరిలో అల్లాడి జ్యోతిర్మయి కు రూ. 7.14 లక్షలు, పెనుమాక ఉదయ నందితకు రూ. 6 లక్షలు, ఇబిసి కేటగిరి కింద కొప్పుల వెంకటహరి చైతన్యకు రూ. 2.93 లక్షలు, వడ్లపట్ల కిరణ్ నాగసాయికు రూ.4.39 లక్షలు, మద్దిపాటి మనోజ్‌కు రూ.3.88 లక్షలు, బోలి జగదీష్‌కు రూ. 13.64 లక్షలు, బిసిబి కింద సుంకర ఉదయ్ కిరణ్ కు రూ. 8.99 లక్షలు, బిసి డి కింద తాడిపర్తి శ్రీలక్ష్మికి రూ. 4.08 లక్షలు, జొన్నల గడ్డ నందిని కి రూ. 4.08 లక్షలు, ఆర్. సాయి సాత్విక్‌కు రూ. 23.38లక్షలు, కాపు సామాజిక వర్గానికి చెందిన పన్నూరి రాజీవ్ కు రూ. 6.40 లక్షలు ఆర్థిక ప్రయోజనం చేకూరింది. అదే విధంగా జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహం కింద ప్రిలిమినేరికి క్వాలిఫై అయిన కొమ్మిని విద్యాశ్రీ కి లక్ష రూపాయలు, బి.లలిత్ సాయి శ్రీరామ్ కు లక్ష రూపాయలు చొప్పున ప్రోత్సాహకం అందించబడింది.

## జగనన్న విదేశీ విద్యాదీవెన నిరుపేదలకు ప్రోత్సాహకరం

### జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి



**భీమవరం,మేజర్ న్యూస్:** జగనన్న విదేశీ విద్యా దీవెన అర్హులైన 390 మంది విద్యార్థులకు రూ.41.60 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి కంప్యూటరు ద్వారా బటన్ నొక్కినేరుగా వారి ఖాతాల్లో జమ అయ్యేలా ప్రారంభించారు. అలాగే సివిల్ సర్వీసెస్ ప్రిలిమిరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 95 మందికి, వారిలో తిరిగి మెయిన్స్ లో ఉత్తీర్ణత సాధించిన 11 మంది అభ్యర్థులకు ప్రోత్సాహకరంగా రూ.100.50లక్షల రూపాయలు మొత్తం రూ42.6కోట్లురాష్ట్రప్రభుత్వం జమచేసింది. స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జగనన్న విదేశీ విద్యా దీవెన ప్రత్యక్ష ప్రసారాన్ని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి,సంబంధిత అధికారులు, విద్యార్థుల వారి తల్లి దండ్రులు, తదితరులు పాల్గొని వీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రపంచంలోనే టాప్ యూనివర్సిటీల్లో మన విద్యార్థులు ఉన్నత చదువులకు రాష్ట్ర ప్రభుత్వం బాసటగా నిలబడటం, సివిల్స్ చదివే వారికి సాయం అందించి మంచి ప్రోత్సాహం అందించుట అపూర్వఅద్భుత సంఘటనఅని ఆమె అన్నారు. జగనన్న విదేశీ విద్యా దీవెన ద్వారా పేద విద్యార్థిని, విద్యార్థులకు విదేశీ చదువులకు పూర్తి ఆర్థిక సహాయం అందించుట సువర్ణ అవకాశం అని, ఈ అవకాశాన్ని ప్రతి నిరుపేద విద్యార్థిని, విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో 8 మంది విద్యార్థిని, విద్యార్థుల వారి తల్లి తండ్రులకు 60.76 లక్షల రూపాయల నమూనా చెక్కును జిల్లా కలెక్టరు అందజేశారు. సివిల్ సర్వీసెస్ ప్రిలిమిరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన 5 మంది అభ్యర్థులకు ప్రోత్సాహకరంగా రూ.1 లక్ష చొప్పున రూ.5 లక్షల రూపాయలు జమ చేయనున్నట్లు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బిశ్రీమన్నారాయణ రెడ్డి, జిల్లా వార్డు, సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి జివికె మల్లిఖార్జున రావు, జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమశాఖ అధికారి జి. గణపతి రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖా అధికారి కె.శోభారాణి, జిల్లా ట్రైబల్ వెల్ఫేరు అధికారి డి.పుష్పరాణి, సాంఘిక సంక్షేమ శాఖ, బిసి సంక్షేమశాఖ సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## అదుపు తప్పిన ఆర్టీసీ బస్.. ఇద్దరి మృతి

### 65 మంది ప్రయాణికులతో వెళుతున్న ఏలూరు

– నర్సాపురం బస్సు








**మండవల్లి,మేజర్ న్యూస్:** ఏలూరురోడ్డు కాకతీయనగర్‌లో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.లారీని తప్పించబోయి ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు అదుపు తప్పి, ఎదురుగా వస్తున్న టీవీఎస్ బండిని ఢీ కొట్టి సైడ్ బోదె లోకి దూసుకెళ్లింది. ఏలూరు నుండి నరసాపురం వెళుతున్నఈబస్సులో ఆ సమయంలో 65 మంది ప్రయాణికులు ఉన్నారు.ఈ ఘటనలో టీవీఎస్ పై ఎదురుగా వస్తున్న కాకతియనగర్ కి చెందిన కేత అర్జున్ రావు, (60), బస్సు లో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలు ఒకరు మృతి చెందారు. మిగిలిన ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన గురించి తెలుసుకున్న శాసనమండలిసభ్యులు జయమంగళ వెంకటరమణ, శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు పోలీస్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని, స్థానికులతో కలిసి బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులను గాయపడిన వ వారిని వెలికి తీశారు. బస్సు అద్దాలను పగలగొట్టి బయటికి లాగారు. కైకలూరు టౌన్ సిఐ ఆకులు రఘు, రూరల్ సీఐ బి.కృష్ణ కుమార్,మండవల్లి ఎస్సై రామకృష్ణ హుటాహుటిన ప్రమాద ఘటన వద్ద కు చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.తదుపరి జయమంగళ క్షత గాత్రులను తమ కారులో గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించారు. మృత దేహాలను కైకలూరు ఏరియా ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. అనంతరం జయమంగళ వెంకటరమణ ఘటన స్థలం నుంచి నేరుగా హాస్పిటల్‌కి వెళ్లి క్షత గాత్రులకు బట్టలు పంపిణి చేశారు.

## ఇంధన పొదుపు భావితరాలకు ఎంతో మేలు

### ఐటిడిఏ పిఓ మల్లవరపు సూర్య తేజ



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :**ఇంధన పొదుపుపై అవగాహన కలిగి ఉంటేభావితరాలకు ఎంతో మేలు చేకూరుతుందని ఐటిడిఏ పిఓ మల్లవరపు సూర్య తేజ తెలియజేశారు.జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా మండలంలోని కోటరామ చంద్రపురం ఐటిడిఏ వద్ద ప్రాజెక్ట్ ఆఫీసర్ సూర్య తేజ ఆధ్వర్యంలో కుక్కునూరు, వేలేరుపాడు మండలాలలో ఇంధన పొదుపుపై నిర్వహించిన రాత పరీక్షలు చిత్రలేఖన పరీక్షలలో నైపుణ్యత చూపిన విద్యార్థి విద్యార్థినులకు ఆయన చేతులు మీదుగా బుధవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసు నుండి ఇంధన పొదుపు పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పొదుపు అనేది సామాజిక బాధ్యత అని చెప్పారు. ఇంధన వినియోగంపై విద్యార్థులు రైతులు మహిళలు అవగాహన కలిగి ఉండేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఐటీడీఏ పరిధిలో కుక్కునూరు వేలేరుపాడు గిరిజన పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు ఈ బహుమతులు గెలుచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి రాధాకృష్ణ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కే శ్రీనివాసు కన్స్ట్రక్షన్ ఏడీఈ శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## క్రీస్తు మార్గం ఆచరణీయం - పరోపకారమే క్రీస్తు మార్గం





### జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

**ఏలూరు, మేజర్‌న్యూస్ :**జీవితంలో ఏ సందర్భంలోనైనా తీసుకున్న విషయం విడవకుండా విశ్వాసంతో ముందుకు వెళితే.. వారివెంట దేవుడు అండగా ఉంటాడని, బైబిల్ కూడా అదే బోధిస్తోందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. సెమి క్రిస్టమస్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో 'హైటీ ' కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముందు తొలి ప్రార్ధనా కార్యక్రమాన్ని రెవరెండ్ వి.మిల్టన్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతం మర్చిపోకుండా అహంకారం చూపించనివారిని దేవుడుఉన్నతస్థానంలో నిలుపుతాడ న్నారు. మనం ఎలా ఉండాలనుకుంటామో పొరుగువారు కూడా అంతే సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలన్నారు. రెండు వేల సంవత్సరాలకు ముందే పరస్పర ప్రేమతత్వంతో జీవించాలని క్రీస్తు బోధించడమే కాకుండా వాస్తవంగా జీవించి చూపించారన్నారు. ఈ సందర్భంగా సీనియర్ బిషప్ ఎబినేజెర్ శాస్త్రి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి, అందరిపట్ల ప్రేమగా ఉండడంతోసమస్యలుకనుమరుగుఅవుతాయని చెప్పారు. చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా మాట్లాడుతూ అందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరిపట్ల ఒకరు ప్రేమగా ఉంటె సమాజం శాంతిమయంఅవుతుందన్నారు.ప్రతీ ఒక్కరూ అహంకారానికి లోనుకాకుండా ప్రయత్నిస్తే అందరిలోనూ దైవాన్ని చూడవచ్చున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినిలతో కలిసి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్యే ఎలీజా కేక్ కట్‌చేసి సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. క్రొవ్వొత్తుల వెలుగులతో ప్రత్యేక ప్రార్ధనా కార్యక్రమం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్ క్రిస్మస్‌శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా గుడ్ సమరిటన్ కాన్సర్ ఆసుపత్రికి చెందిన ఫాదర్ రవిబాబును ఘనంగా సత్కరించారు. ఫాదర్ ఐ మైకేల్ ముగింపు ప్రార్ధన నిర్వహించారు.ఈ సందర్భంగాపలువురు క్రిస్మస్‌కు సంబంధించి పలు గీతాలు ఆలపించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లామైనారిటీ సంక్షేమశాఖ అధికారి ఎన్.ఎస్.కృపవరం నిర్వహించారు.కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి డా.ఆర్.విజయరాజు, డీఈఓ శ్యాంసుందర్, తదితరులు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్‌టి.శ్రీపూజ, గృహనిర్మాణ శాఖ పిడి కె.రవికుమార్, జిల్లా పంచాయతీ అధికారి తూతిక విశ్వనాథ్ శ్రీనివాస్,సోషల్ వెల్ఫేర్ జెడి జయప్రకాష్, డిఎంహెచ్ఓ డా.ఎస్.శర్మిష్ట, డిటిసి శాంతకుమారి, ఆర్అండ్‌బి.ఎస్ఇ జాన్ మోషే,ఎల్‌డిఎం నీలాద్రి, డిసిహెచ్ ఎస్ పాల్ సతీష్, పశుసంవర్ధక శాఖ జెడి జి. నెహ్రూబాబు, విభిన్నప్రతిభావంతుల శాఖ ఏడి రాకాడమని,బూరగడ్డకాంతి రవికిరణ్, పొలిమేర హరికృష్ణ, మేతర అజయ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ నిట్‌కి రాష్ట్ర ఉత్తమ ఇంధన పరిరక్షణ అవార్డు

### ఏపీ జెన్ కో మేనేజింగ్ డైరెక్టర్ చేతులమీదుగా
### అవార్డును అందుకున్న నిట్ ఆచార్యులు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఇంధన పరిరక్షణ 2023 అవార్డును (సిల్వర్ మెడల్)దక్కించుకుంది.ఈవిద్యాసంస్థ భవన సముదాయాలపై సోలార్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి సమర్ధవంతమైన ఎయిర్ కండిషనర్ల ద్వారా విద్యుత్తును ఆదా చేసి బిల్లులను తగ్గించుకోవడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు చేస్తున్న కృషిని మెచ్చుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధనశాఖ ఏపీ నిట్ ను రాష్ట్ర ఉత్తమ ఇంధన పరిరక్షణ 2023 అవార్డుకు (ఇంజనీరింగ్ కళాశాలల విభాగంలో) ఇటీవల ఎంపిక చేసింది. విజయవాడలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఏపీ జెన్ కో మేనేజింగ్ డైరెక్టర్ కేవీఎస్. చక్రధరబాబు చేతులమీదుగా నిట్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం ఆచార్యులు డాక్టర్ వుద్దంటి సందీప్, డాక్టర్ తేజావతు రమేష్ అవార్డును అందుకున్నారు. ఏపీ నిట్ రాష్ట్రస్థాయి అవార్డును అందుకోవడంతో ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పడోలే, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డాక్టర్ ఎన్.జయరామ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కీలకమైన ఇంధన పరిరక్షణ రంగంలో తమ విద్యాసంస్థ రాష్ట్రస్థాయి అవార్డునుఅందుకోవటంఎంతో గర్వకారణంగాఉందన్నారు. విద్యార్థుల కు అవసరమైన సదుపాయాల విషయంలో ఎక్కడా రాజీపడకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చు తున్నామని తెలిపారు. వీటితోపాటు పునరుత్పాదక శక్తి వనరుల ప్రాజెక్టులు, విద్యుత్ ఆదాపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, సోలార్ వాటర్ హీటింగ్ ద్వారా ఇంధనాన్ని పొదుపు చేయడం, నీటి వృధాను అరికట్టడం, పచ్చదనాన్ని పెంపొందించడం, మురికి నీటి శుద్ధికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం వల్ల అవార్డు వచ్చిందనిచెప్పారు.ఈఅవార్డురావడంవెనుకనిట్ ఉన్నతాధికారులు, ఎస్టేట్ అధికారులు చేస్తున్న కృషి ఎంతో ఉందన్నారు. ఇదేకాకుండా ఫేజ్ 1కు సంబంధించి తమ విద్యా సంస్థకు 2020లోనే ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ (ఐజీబీసి) ద్వారా గ్రీన్ క్యాంపస్ ప్లాటినం రేటింగ్ అవార్డు వరించిందని వివరించారు.

## వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం విజయం తథ్యం



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యం అని తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి తోట లక్ష్మీనారాయణ అన్నారు. తిరుమల దేవి పేట గ్రామంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయోత్సవాన్ని పురస్క రించుకొని తెలుగు దేశం, జనసేన నాయకులతో బుధవారం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ 226 రోజులు 97 నియోజక వర్గాల మీదుగా 2200 గ్రామాల్లో 3132 కి మీ యుగ గళం పాదయాత్ర చేసి ప్రజల సమస్యలు తెలుసుకోవడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో తోట నాయుడు,తోట పండు,తోట సత్యనారాయణ, జట్ల సత్యనారాయణ, తోట శ్రీను, మన్నెం దుర్గా రావు, కాసగాని వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సైన్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

### ప్రభుత్వ విప్ ముదునూరి



**నరసాపురం,మేజర్ న్యూస్:**విద్యార్థులుసైన్స్‌పైఅవగాహన పెంపొందించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. పట్టణంలోని టైలర్ ఉన్నత పాఠశాలలో బుధవారం ఏర్పాటుచేసిన మండల స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ను ముదునూరి ప్రసాదరాజు ముఖ్య అతిథిగా సందర్శించి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వృత్తి నైపుణ్యాలను కూడా పెంపొందించుకోవాలని సైన్స్ గురించి తెలుసుకుని అవగాహన పెంచు కోవాలన్నారు. విద్యార్థులు సైన్స్ విజ్ఞానాన్ని పెంపొందించుట కొరకు ఇటువంటి సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతగానో ఉపయోగ పడతాయని ఆయన అన్నారు.విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడతాయని సైన్స్ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకుని మరింత అవగాహన పెంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు అన్నారు.

ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు తయారుచేసిన వివిధ ప్రాజెక్టులను పరిశీలించారు.వారు తయారుచేసిన ప్రాజె క్టులు ఎంతగానో ఆకర్షించాయి అన్నారు. సైన్స్ ఫెయిర్ ఆవశ్యక తను గురించి వివరించారు.ఈ సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శనలో నరసాపురం మండలంలో 28,హైస్కూలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొని వారు తయారుచేసిన ప్రాజెక్టులను ప్రదర్శించారని టైలర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయు రాలు అయ్యగారు శ్రీదేవి చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకట రమణ,రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ తిరుమని నాగరాజు, వార్డు కౌన్సిలర్ పతివాడ పద్మ,ఎంఈఓ పి.పుష్పరాజ్యం, విద్యా కమిటీ చైర్మన్‌లు సివాచ్ శాంత, పి.షమీన,వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు ,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## యువగళం ముగింపు సభకు తరలిన నాయకులు






**నరసాపురం,మేజర్‌న్యూస్:**విజయనగరం జిల్లాలో బుధవారం జరగబోవు యువగలం పాదయాత్ర ముగింపు సభకు నర్సాపురం నుండి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు నాయకత్వంలో వీరంతా 30 కార్లలో వెళ్లారు. రామరాజు జెండా ఊపి కార్లను ప్రారంభించారు.

రాష్ట్ర. అగ్నికుల క్షత్రియ సాధికారకమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్ర ఠాగూర్,మండల అధ్యక్షులు వాతాడి ఉమామహేశ్వర రావు,పట్టణ ప్రధాన కార్యదర్శి కొల్లు పెద్దిరాజు,గుబ్బల నాగరాజు, అందే రామకృష్ణ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు వ్యక్తిగత కార్యదర్శి సంకు భాస్కర్ నాయుడు, బాలరాంబాబు, కొల్లాటి బాలకృష్ణ,జోగు పండు,బాలాజీ హేమంత్ కుమార్, రమేష్,దొంగపద్మారావు,కురుపెల్లి వాసు,రాజు మసేన్, పోతుముడు ముసలయ్య, ముస్కోడి రవి,నిమ్మకాయలుబాబ్జి, ఆర్కే, బాలగోపాలం తదితరులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
గురువారం
21 డిశంబర్ 2023


## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీయాలి



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించి వారిలోని సృజనాత్మకతను వెలికి తీస్తే సమాజానికి ఉపయోగపడే పరికరాలను తయారు చేస్తారని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇరప గంగాదేవి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మండల స్థాయి విద్య వైజ్ఞానిక ప్రదర్శనను ప్రధానోపాధ్యాయురాలు గంగాదేవి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగాదేవి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలుగు తీసేందుకు విద్య వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె తెలియజేశారు. స్టూడెంట్ ప్రాజెక్టుల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన దొర మామిడి జె టి డబ్ల్యు పాఠశాలకు చెందిన ఎస్ మున్నా స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన జె ధన టీచర్ ప్రాజెక్టుల్లో పులి రామన్నగూడెం జె టి డబ్ల్యు పాఠశాలకు చెందిన పి కొయిందప్ప లను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. మండలంలోని 17 పాఠశాలలకు చెందిన సుమారు 100 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆటలతోనే ఆరోగ్యం చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ



**నరసాపురం, మేజర్ న్యూస్:** ఆటలు ఆడటం వల్లే యువత ఆరోగ్యంగా ఉంటారని, యువతను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అన్నారు. బుధవారం మున్సిపల్టీ పరిధిలోని 9వ సచివాలయం 18,19వార్డుల లో యువతకు ఆట సామగ్రిని ఆమె పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు కౌన్సిలర్,వైస్ చైర్ పర్సన్ కామన నాగిని,19వ వార్డు కౌన్సిలర్ కేసరి గంగరాజు గోరు సత్తిబాబు,కావాలి నాని, పలువురు నాయకులు పాల్గొన్నారు. వాలీబాల్,బాస్కెట్బాల్, క్రికెట్ కిట్లను యువతకు అందించారు.

# 23,24 తేదీలలో హేలాపురి బాలోత్సవం

**ఏలూరు, మేజర్ న్యూస్:** హేలాపురిబాలోత్సవం 4 వ పిల్లల సంబరాలు ను గూర్చిన విషయమై స్థానిక అన్నే భవన్‌లో బాలోత్సవ కమిటీ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ బాలోత్సవములను స్థానిక సురేష్ చంద్ర బహుగుణ (పోలీస్ ) స్కూల్ నందు 23,24 తేదీలలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. అకడమిక్,కల్చరల్ విభాగాలలో సుమారుగా 69 అంశాలలో ప్రతిభా పాటవాలు ప్రదర్శించే అవకాశాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేసారు. నగరంలోని పెద్దలు చాలా మంది నిర్వహణలో భాగస్వాములైనారని తెలియజేసారు. వేమన పద్యాలు పుస్తకం, స్కూల్స్‌కు అందజేసే సావిత్రి బాయి పూలే చిత్ర పటాలు ఆవిష్కరణ కార్యక్రమం, 1000 మందికి పైగా విద్యార్థులతో చదవాలిరా ఎన్ని ఆటంకాలు వచ్చినా పాట సామూహిక ఆలాపన ద్వారా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో హేలాపురి బాలోత్సవం నమోదు చేస్తున్నాం అని వివరించారు. ఆహ్వాన సంఘం గౌరవ సలహాదారులు ఎంఎస్ఎంఎస్ కుమార్ మాట్లాడుతూ ఏలూరులోని, చుట్టు ప్రక్కల ప్రాంతాల స్కూల్ విద్యార్థులకు అవకాశం కల్పించామని చెప్పారు. కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుడిపాటి నరసింహారావు మాట్లాడుతూ ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షుడు దివంగత ఎమ్మెల్సీ షేక్ సాబ్జి స్మారక ప్రాంగణంగా బాలోత్సవ ప్రాంగణానికి పేరు పెడుతున్నాము అని



ప్రకటించారు. 23వ తేదీ ఉదయం 9 గం. లకు జాతీయజెండా, బాలోత్సవ జెండా ఆవిష్కరణతో ప్రారంభమగునని విద్యార్థులతో బాలోత్సవ జెండా ఆవిష్కరణ చేయబడునని చెప్పారు. జిల్లా విద్యా శాఖ అధికారి పి.శ్యామ్ సుందర్ , ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ వేంకటేశ్వర రావు, నెక్స్ జెన్ ఫీడ్స్ ఎం.డి. అడుసుమిల్లి వెంకట సుబ్రహ్మణ్యం, ఇతర ప్రభుత్వ అధికారులు, ప్రముఖులు పాల్గొనుచున్నారని చెప్పారు.గోడపత్రిక ఆవిష్కరించారు. పిన్నాక అంజనేయులు, వి. సురేష్, ఎం. అజయ్ బాబు, జి.శారద, కే.శ్రావణీ కుమారి , పి.అదిశేషులు పాల్గొన్నారు.ఆలపాటి నాగేశ్వరరావు గుడిపాటి నరసింహారావు.

# శృంగవరప్పాడులో కులపెద్దలు, ప్రజాప్రతినిధులతో వెలివేతపై అవగాహన సదస్సు

**కైకలూరు, మేజర్ న్యూస్:** చైతన్య వంతమైన ఏలూరు జిల్లాలో సాంఘిక బహిష్కరణ అంశం తెరమీదకి రావడం బాదాకరమని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. కైకలూరు మండలం శృంగవరప్పాడు కమ్యూనిటీ సమావేశం మందిరంలో వెలి నేరమని అంశంపై ఏర్పాటు చేసిన సదస్సులో డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ పాల్గొని మాట్లాడేరు. సందర్భంగా డీపీఓ మాట్లాడుతూ వెలి ఒక సాంఘిక దురాచారమని రాజ్యాంగం, చట్టాలు, సమాజం ఇటువంటి చర్యలను సమర్ధించవని అన్నారు. ప్రపంచంలో శాస్త్రసాంకేతిక పరంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో వెలికి స్థానం లేదని, వెలికి పాల్పడేవారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని డీపీఓ శ్రీనివాస విశ్వనాధ్ అంబరు. శృంగవరప్పాడులో వెలికి సంభందించి సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని, అదేవిదంగా దినపత్రికలలో వచ్చిన కథనానికి గ్రామస్థులతో, కులపెద్దలతో, అధికారులతో వెలి నేరమనే అంశంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందని. అందరి సహకారంతో వెలి అనే సాంఘిక దురాచారాన్ని తరిమికొట్టాలని డీపీఓ



అన్నారు. అనంతరం గ్రామస్థులతో వెలికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి కుల పెద్దలతో ఆత్మీయతను చాటారు. కార్యక్రమంలో తాసిల్దార్ మురళికృష్ణ, ఎంపీడీఓ ఉమామహేశ్వరావు, సబ్-ఇన్స్పెక్టర్ జ్యోతిబసు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రవి ప్రకాష్,ఎంపీటీసీ నాగమణి, సర్పంచ్ జీ. భాగ్యలక్ష్మి, కులపెద్దలు గంటసాల రామారావు, బలే తిరుపతిరావు, సిరివేరి గంగరాజు, రాజేంద్రప్రసాద్, రామరాజు, జగన్నాధం, కార్యదర్శి వెంకటేశ్వరావు అధిక సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్రకు పటిష్ఠ ఏర్పాట్లు

### సీఎం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ప్రశాంతి వెల్లడి



**భీమవరం,మేజర్‌న్యూస్:** ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించడానికి సంబంధిత అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. తాడేపల్లిలోని సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. మట్టిలోని మాణిక్యాలను వెలికితీయడానికే సచివాలయాల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను చేపట్టనున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. క్రీడలపై ఆసక్తి ఉన్న క్రీడాకారులను మరింత ప్రోత్సహించడం, జాతీయ, అంతర్జాతీయస్థాయి క్రీడాకారులుగా తయారుచేయడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు. మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో క్రీడలు నిర్వహించాలన్నారు. విజేతలకు బహుమతులు ఇవ్వాలని ఆయన సూచించారు. అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సచివాలయాల స్థాయిలో క్రీడా బృందాలను అధికారులు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. క్రీడా మైదానాలు సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాకేంద్రంలో క్రీడా పోటీలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలన్నారు. క్రీడాకారులకు భోజనం, వసతి సౌకర్యాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్‌రెడ్డి, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.డి మహేశ్వర రావు, డిఎల్ డిఓ ఏవి అప్పారావు, చీఫ్ కోచ్ యం.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్‌ని వినియోగించుకోవాలి

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి



**నిడమర్రు,మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించడం, పథకాలు అర్హులకు అందేలా తెలియజేయడానికి రూపొందించిన వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి అని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. నిడమర్రు మండలం అడవికొలను గ్రామంలో గ్రామ సర్పంచ్ పాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం నిర్వహించిన వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీతారామాంజనేయ చౌదరి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు పలు పథకాలకు కొత్తగా అర్హుల వివరాలను నమోదు చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని గారపాటి చౌదరి అన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, పీఎం జీవన్ జ్యోతి యోజన, సురక్షా భీమా యోజన, పోషణ శక్తి నిర్మాణ అభియాన్, జన్ ధన్ యోజన వంటి ఎన్నో కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోంది అని అన్నారు.ఆయుష్మాన్ భారత్ లబ్ధిదారులకు కార్డులను, ఉచిత గ్యాస్ కలెక్షన్ లబ్ధిదారులకు గ్యాస్ స్టవ్ లను గారపాటి చౌదరి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిడమర్రు ఎంపీడీఓ జి. విజయ్ కుమారి, బిజెపి ఉంగుటూరు నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతి రాణి, ఎంపీటీసీ నిమ్మల దొరబాబు, బీజేపీ జిల్లా మహిళా మోర్చా అడపా శోభ రాణి, వివిధ విభాగాల అధికారులు పెద్ద సంఖ్యలో కేంద్ర ప్రభుత్వ పథకా లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చిన్న వెంకన్న ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు పూర్తి





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో ఒకటై విరాజిల్లుతున్న ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ యం లో ఈనెల 23న జరగనున్న ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు భారీగా జరుగుతున్నాయి. ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తరద్వార దర్శనం ప్రాముఖ్యతను దృష్ట్యా వేలాదిగా ఆలయానికి తరలి వచ్చే భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేలా ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు.ఇప్పటికే ఆలయ ఇతర అధికారులు,ముఖ్య సిబ్బందితో దేవస్థానం ఈవో వేంద్ర త్రినాధరావు సమీక్షను నిర్వహించి ముక్కోటి ఏర్పాట్లపై పలు నిర్ణయాలు తీసుకున్నారు.ఉత్తర ద్వార దర్శనానికి ఏర్పాట్లు ఇవీ: స్వామివారికి ప్రీతికరమైన రోజు శనివారం ముక్కోటి ఏకాదశి రెండు కలిసి రావడం తో వేల సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశం ఉందని ఆలయ అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ క్రమంలో భక్తులకు స్వామివారి దర్శనాన్ని వేగవంతంగా కల్పించేందుకు గాను ఉచిత దర్శనంతో పాటు సాధారణ, శీఘ్ర, అతిశీఘ్ర,దర్శనాలను ఏర్పాటు చేశారు. అందుకు సంబంధించి 100,200,500 రూపాయల టిక్కెట్టులతో క్యూలైన్లను ఏర్పాటు చేశారు. అలాగే ఆలయ ఉత్తర ద్వారాలను సిబ్బంది శుభ్రపరిచి పాలిష్ చేస్తున్నారు.అదేవిధంగా ఆలయ గోపురాలను, పరిసరాలను, విద్యుత్ దీపాలతో శోభాయమా నంగా అలంకరించారు. శనివారం ఉదయం ఐదున్నర గంటల నుంచి భక్తులకు స్వామివారి ఉత్తర ద్వార దర్శనం లభిస్తుందని ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు. ఆ తర్వాత స్వామివారు, ఉభయ దేవేరులతో కలిసి వెండి గరుడవాహనంపై క్షేత్ర పురవీధుల్లో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పిస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రజా చైతన్య యాత్ర చేపట్టిన న్యాయవాదులు


**నర్సాపురం,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఆంధ్రప్రదేశ్ భూ హక్కు చట్టం (యాక్ట్ 27/2023) పూర్తిగా ప్రజా వ్యతిరేకమైనదని నరసాపురం బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాదులు స్పష్టం చేశారు.ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు బుధవారం కూడా కోర్టు విధులను బహిష్కరించారు. అనంతరం ఈ చట్టం వల్ల జరిగే నష్టాలను ప్రజలకు వివరిస్తూ పట్టణంలో “”ప్రజా చైతన్య యాత్ర””నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు పోలిశెట్టి రఘురామారావు, పోలిశెట్టి నారాయణ స్వామి(బాబ్జీ), జె.సైమన్ విజయ కుమార్, చల్లా దానయ్య నాయుడు, వనమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా భూమి హక్కుల యాజమాన్యం లో సమూల మార్పులు చేస్తూ రెవిన్యూ అధికారికి(ల్యాండ్ టైటిలింగ్ అథారిటీ) భూమిపై హక్కులు నిర్ధారించే అధికారం సంక్రమింప చేసిందన్నారు.ఇది ప్రజల రాజ్యాంగ బద్ధమైన,చట్టబద్ధమైన భూమి హక్కులకు తీవ్ర విఘాతం కలుగజేస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేసారు.ఇప్పటికే భూ యజమాని హక్కులను పరిరక్షించడానికి ఆస్తి బదలాయింపు చట్టం, రిజిస్ట్రేషన్ చట్టం, ఇండియన్ స్టాంప్ చట్టం, లిమిటేషన్ చట్టం, ఆంధ్రప్రదేశ్ భూ కేటాయింపు చట్టం, పట్టాదారు పాస్ బుక్ చట్టం, సర్వే హద్దుల చట్టం వంటి చట్టాల ద్వారా ప్రజలు తమ ఆస్తులను కాపాడుకుంటున్నారని అన్నారు. వీటిపై ఏమైనా వివాదాలు ఏర్పడితే సివిల్ కోర్టుల్లో పరిష్కరించుకుంటున్నారని తెలిపారు. వీటిపై అప్పీళ్ళను సివిల్ కోర్టుల్లో పరిష్కరించుకోవచ్చునివారు వివరించారు.అయితే వీటినిఅన్నిటినీకాదని కొత్త చట్టంలో పూర్తి అధికారాలను రెవిన్యూ అధికారులకు సంక్రమింప చేయడం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులకు,భారత రాజ్యాంగం,వివిధ కేంద్ర చట్టాలలో ఉన్న నిబంధనలకు విరుద్ధమని వారు స్పష్టంచేశారు. ఈ చట్టం వల్ల




రాజకీయ ప్రలోభాలు పెరిగి సామాన్య ప్రజల స్థిరాస్తులకు సంబంధించిన హక్కులు దెబ్బతింటాయన్నారు. అందువల్ల ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేసారు.ఈ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సాగుతున్న ఉద్యమాలలో ప్రజలందరూ పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చేగొండి బాలాజీ, దేవ రంజిత్ కుమార్, అందే మణి,ఆర్.జి.కుమార్, కడలి వెంకట సత్యనారాయణ, ఎం.ఎస్.వి.వి.రమణ, దొంగ నరసింహరాజు, నెక్కంటి క్రాంతి కుమార్, కోటిపల్లి శ్రీనివాస మూర్తి, సోడదాసి శ్రీధర్, రంపా పుల్లాజీ, కురెళ్ళ సోమశేఖర్, దొంగ సుభాష్ బాబు, పులపర్తి హర్షవర్ధన్, చెన్నూరి వెంకటేశ్వరరావు, గోడి సత్యనారాయణ, పూరెల్ల శ్రీనివాస్, కొప్పినీడి చిట్టి పద్మజ, ఓసూరి జ్యోతి మాంగళ్య, చల్లా జ్యోతి, కొప్పర్తి శిరీష, కంభాల స్వర్ణ, కె.ఛాముండేశ్వరి, అడబాల సుజాత, కొమ్ముల నారాయణ మూర్తి, మల్లిపూడి మోహన్, కొప్పర్తి వెంకట్, పిట్టా సుందర బాబు, కటికల ఏసుబాబు, మల్లాడి నాగరాజు, జి.ప్రవీణ్, గోరింకల వినోద్,బసవా నమఃశివాయ, నక్కా కుమార్ రత్నం, నక్కా ఆనందబాబు,కొల్లాటి ఆదినారాయణ, పోలిశెట్టి వెంకన్న నాయుడు న్యాయవాద గుమస్తాల సంఘం నాయకులు చిందాడి నిరీక్షణ రావు తదితరులు పాల్గొన్నారు.

# పండుగల సీజన్‌లో ప్రత్యేక పారిశుధ్య పనులు

### మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు



**నరసాపురం, మేజర్ న్యూస్:** క్రిస్టమస్, జనవరి, సంక్రాంతి పండుగలు నేపథ్యంలో పట్టణంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన చాంబర్లో సూర్య ప్రతినిధితో మాట్లాడారు. పొన్నపల్లి సమీపంలోని గోదావరిలోకి మురుగునీరు వెళ్లే ప్రాంతం ఇరుకుగా ఉండటం వల్ల వర్షం వచ్చినప్పుడు పొన్నపల్లి ప్రాంతం ముంపునకు గురవుతుందని ఆయన అన్నారు. ఆ సమస్య నుండి అధిగమిచ్చేందుకు ప్రోక్లైన్ ద్వారా మట్టిని తీస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని లాకు పేట దగ్గర నుండి 31 వార్డుల వరకు పారిశుధ్య పనులు ఎక్కడ చేపట్టాలి. రోడ్ల కిరువైపున పిచ్చి మొక్కలు తదితర వాటిని పరిశీలించినట్లు తెలిపారు. పట్టణమంతా పూర్తిస్థాయిలో పరిశీలించి ప్రత్యేక పారిశుధ్య పనులు చేయవలసిన ప్రాంతాన్ని గుర్తించామని, గురువారం నుండి ఈ పనులు చేపడతామన్నారు. పట్టణంలోని వీధిలైట్లు పూర్తిస్థాయిలో వెలిగేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కాటన్ పార్కును ప్రభుత్వ చీఫ్విప్ ముదునూరి ప్రసాదరాజు ఆదేశాల మేరకు సుందరంగా తీర్చిదిద్దె పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. పర్యాటకులు కూర్చునేందుకు పార్కులో మరికొన్ని బెంచీలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. పట్టణంలోని అన్ని రోడ్లు, మురికివాడలలో బ్లీచింగ్ చల్లేందుకు, నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో మరింత పారిశుధ్య పనులు చేసేందుకు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, కౌన్సిలర్ల సూచనలు సలహాల మేరకు పారిశుధ్య పనులు పెద్ద ఎత్తున చేపట్టనున్నట్లు కమిషనర్ తెలిపారు.

## ప్రతి గడప గడపకు వైద్యం

### - ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు






**కైకలూరు, మేజర్ న్యూస్:** ఏ ఒక్కరూ అనారోగ్యంతో ఉండకూడదనే లక్ష్యంతో సీఎం జగన్ అన్ని విధాల చర్యలు తీసుకుంటు ప్రజలకు మరింత చేరువ చేస్తూ ప్రతి గడప గడపకు వైద్యులను, అధికారులను పంపి సేవలు అందిస్తున్న ఘనత ప్రియతమ ముఖ్య మంత్రి జగన్ దని వారికి మీ తరుపున, నా తరుపున, వైయస్ఆర్ కుటుంబ సభ్యులు తరుపున ధన్యవాదములు, కృతజ్ఞతలని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ రోజు కైకలూరు మండలం పెంచికలమర్రు లో 20.80 లక్షల నిధులతో మంజూరై నిర్మాణం పూర్తి చేసుకున్న డా. వైయస్ఆర్ హెల్త్ క్లినిక్ నూతన భవన ప్రారంభోత్సవములో పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శిలాఫలకమను ఆవిష్కరించారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ వైద్యం కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ గ్రామంలోనే ఉన్నా ఈ ఆరోగ్య కేంద్రమును సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, జిల్లా సంయుక్త కార్యదర్శి, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్,సర్పంచ్ జయమంగళ కాసులు, ఎంపీటీసీ బంటుమిల్లి సాదు కొండయ్య, ఏఎంసీ డైరెక్టర్ ముంగర కొండలరావు, ఉపసర్పంచ్ జయమంగళ యువరాజు, గుమ్మళ్ళపాడు సర్పంచ్ కొయ్యే గంగయ్య, పిహెచ్సి వైద్యులు శంకర్, కిరణ్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారదులు, సచివాలయ సిబ్బంది, ఎంఎల్ హెచ్‌లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అంగన్వాడీల వంట వార్పు



**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలు చేపడుతున్న సమ్మె తొమ్మిదో రోజు చేరుకున్నది. దీనిలో భాగంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ స్థానిక అంబేద్కర్ సెంటర్ లో వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. మా న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ అంగన్వాడి ఉద్యోగులు గత తొమ్మిది రోజుల నుంచి న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని సమ్మె బాట పట్టడం జరిగిందన్నారు.ఈ సమ్మెలో పాల్గొన్నా అంగన్ వాడీల తో ప్రభుత్వం చర్చించి అంగన్వాడి న్యాయమైన కోరికలను పరిష్కరించ పోగా అంగన్వాడి కేంద్రాల్లో తాళాలు పగలగొట్టే కార్యక్రమం చేపట్టిందన్నారు.గత ప్రతిపక్ష నాయకులుగా ప్రస్తుత ముఖ్యమంత్రి అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా జీతం ఇస్తానని వారి న్యాయమైన కోరికలు పరిష్కరిస్తానని ఇచ్చిన మాట తప్పి అంగన్వాడీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా జీతం గ్రాడ్యుయేట్ రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్వాడీ పిల్లలకుఅందించే మెనూ పెంచాలని డిమాండ్ చేశారు.న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము,సీపీఎం పార్టీ మండల కార్యదర్శి జెల్లీ రామమోహన్ రావు,గుబ్బల చిన్ని,కడలి రవి,వాసా రామలింగం,కోడి లక్ష్మణ అంగన్వాడి నాయకులు జై శ్రీ లక్ష్మీ రజిని నిర్మలకుమారి జి రాజేశ్వరి జి వెంకటలక్ష్మి జి. విజయలక్ష్మి బి నాగలక్ష్మి ప్రేమకుమారి రాజేశ్వరి రత్నకుమారి ఏ నీలిమ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

## వచ్చే ఎన్నికల్లో పోటీకి బిఎస్పి సిద్ధం



**విజయవాడ, ఏలూరు, మేజర్‌న్యూస్:** విజయవాడ హనుమాన్ పేట మారుతి ఫంక్షన్ హాలులో బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర అధ్యక్షులు బక్కా పరంజ్యోతిఅధ్యక్షతన ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర నాయకుల విస్తృత సమావేశం జరిగింది.ఏపీ ఇన్చార్జి ,ఎంపీ (రాజ్యసభ) రాంజీ గౌతమ్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ సమావేశంలో రాష్ట్ర కోఆర్డినేటర్లు రాష్ట్ర నాయకులు,26జిల్లాల నాయకులు పాల్గొన్నారు. రాబోయే 2024ఎన్నికల్లో పోటీచేసి విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించడానికి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.